క్లుప్తంగా

అడ్మిషన్లు ప్రారంభం

పర్వతగిరి: మండలంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో 2023–24విద్యా సంవత్సరానికి అడ్మిషన్స్ ప్రారంభమయ్యాయని ఏఎస్‌డబ్ల్యూఓ ఎస్.వెంకటరెడ్డి తెలిపారు. ఈ మేరకు పర్వతగిరి వసతి గృహంలో బుధవారం హెచ్‌డబ్ల్యూఓ రవికుమార్, సిబ్బంది, విద్యార్థులతో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు వసతి గృహం కల్పిస్తున్న సౌకర్యాలు, చదువు ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలుర వసతి గృహంలో 75ఖాళీలు ఉన్నాయని వెల్లడించారు. ఎస్సీ బాలుర విద్యార్థులు మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోండి

సంగెం: మండలంలోని రైతులు రైతు బీమా కోసం పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్ ప్రతులను సంబంధిత ఏఈఓలకు ఇవ్వాలని ఏఓ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా భూముల రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతుల వివరాలు రైతు బంధు సైట్‌లో వచ్చాయని వారంతా బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 23 లోపు సంబంధిత పత్రాలను ఏఈఓలకు అందించాలని తెలిపారు.

అదృశ్యం


చింత రాజు

దుగ్గొండి: మండలంలోని ముద్దునూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి భార్యతో గొడవపడి ఇంటి వెళ్లిపోయాడు. ఎస్సై నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ముద్దునూరుకుచెందిన చింత రాజు ఈ నెల 16న భార్య ఉమతో గొడవపడ్డాడు. దీంతో మనస్తాపానికి గురైన రాజు ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడు. బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా ఆచూకీ తెలియలేదు. దీంతో ఆయన భార్య బుధవారం ఫిర్యాదు చేసిందని ఎస్సై పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. రాజు ఆచూకీ తెలిసిన వారు 87126 85232 నంబర్‌కు సమాచారం అందించాలని ఎస్సై సూచించారు.

సిబ్బంది అందుబాటులో ఉండాలి

రాయపర్తి: గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి కల్పన అధికారులను ఆదేశించారు. మండలంలోని గట్టికల్ గ్రామాన్ని ఆమె బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా డంపింగ్‌యార్డు, నర్సరీని పరిశీలించారు. సమస్యలను అడిగి తెలుసుకుని మాట్లాడారు. సర్పంచ్ వనజ, ఎంపీఓ రామ్మోహన్ ఉన్నారు.

స్వాతంత్య్ర సమరయోధుడి మృతి


సింగ్యానాయక్ (ఫైల్)

రాయపర్తి: మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామం పరిధిలోని శ్రీరాంనగర్ తండాకు చెందిన స్వాతంత్య్ర సమర యోధుడు భూక్య సింగ్యానాయక్(94) బుధవారం మృతిచెందాడు. స్వాతంత్య్రోద్యమంతోపాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సింగ్యానాయక్ పాల్గొన్నట్లు తండావాసులు తెలిపారు. ఈ సందర్భంగా తొర్రూరు మాజీ సర్పంచ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని కళావతిసోమయ్యగౌడ్ సింగ్యానాయక్ మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుమారులు బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు భూక్య భిక్షంనాయక్, విజయ్‌కుమార్‌ను ఆయన పరామర్శించారు. వడ్లకొండ రవి, నూనె అనిల్, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

సీపీఎం సీనియర్ నాయకుడు..


నర్సయ్య(ఫైల్)

దుగ్గొండి: మండలంలోని మహ్మదాపురానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు దండు నర్సయ్య(70) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు మృతదేహాన్ని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బోళ్ల కొంరయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈసంపల్లి బాబు సందర్శించి నివాళులర్పించారు. వ్యవసాయ కార్మికులు, కూలీలతో సంఘాన్ని ఏర్పాటు చేసి అనేక ప్రజా పోరాటాలు చేసిన ఘనత నర్సయ్యకే దక్కుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అక్కపెల్లి సుధాకర్, గిన్నె సాంబయ్య పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి..

నర్సంపేట రూరల్ : ఇటుకాలపల్లి గ్రామానికి చెందిన నగేష్ (45) రెండురోజుల క్రితం మండలంలోని ఇప్పల్‌తండా క్రాస్‌రోడ్డు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో హనుమకొండకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈనేపథ్యంలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.

జయశంకర్ సార్‌కు ఘననివాళి


నర్సంపేట: జయశంకర్ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు


గీసుకొండ: గొర్రెకుంట క్రాస్‌లో..

నర్సంపేట: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్, వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, క్లస్టర్ బాధ్యులు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా..

ఖానాపురం: మండల వ్యాప్తంగా ఆచార్య జయశంకర్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ ప్రకాశ్‌రావు, ఎంపీడీఓ సుమనవాణిల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించగా.. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పూలే గురుకుల విద్యాలయంలో..

దుగ్గొండి: మండలంలోని పలు గ్రామాల్లో జయశంకర్ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ క్రిష్ణప్రసాద్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంపత్‌కుమార్, పూలే గురుకుల విద్యాలయంలో ప్రిన్సిపాల్ కురోజు దేవేందర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో జయశంకర్ పాత్రను కొనియాడారు.

జయశంకర్ ఆశయాలు కొనసాగించాలి

గీసుకొండ: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని, ఆయన చూపిన మార్గంలో పయనించాలని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. బుధవారం జయశంకర్ వర్ధంతి సందర్భంగా గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ గొర్రెకుంట క్రాస్‌లోని జయశంకర్ జంక్షన్ ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడారు. కార్పొరేటర్ సుంకరి మనీషాశివకుమార్, మాజీ కార్పొరేటర్ ల్యాదల్ల బాలు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం రఘు, నాయకులు విజయ్, రామారావు, రాజు, కుమార్, రాజేశ్ పాల్గొన్నారు.

చెన్నారావుపేట: ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బానోతు పత్తినాయక్, కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ రఫీ, సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ జెడ్పీటీసీ జున్నూతుల రాంరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, సాధు నర్సింగరావు, ఎడ్ల మల్లయ్య, గట్ల కృష్ణయ్య, గణేష్ తదితరులు ఉన్నారు.

నల్లబెల్లి: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. నల్లబెల్లి గ్రామ పంచాయతీ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన జయశంకర్ చిత్రపటానికి బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్ పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ కూచన ప్రకాశ్, సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపీటీసీ జన్ను జయరావు, ఎండీ నజీమా, ధర్మేందర్ పాల్గొన్నారు.


నల్లబెల్లిలో..


సంగెంలో..

సంగెం: మండల పరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయనకు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ కళావతి, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీఓ, వైస్ ఎంపీపీ, ఏపీఓ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


ఖానాపురం: నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


దుగ్గొండి:పూలే గురుకుల విద్యాలయంలో..


చెన్నారావుపేట: నివాళులర్పిస్తున్న నాయకులు

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

- అసంపూర్తిగా అధికారులు, ప్రజాప్రతినిధుల హాజరు


ప్రగతి నివేదిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమ

ఖానాపురం: ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఉదయం 11.40 గంటలకు సమావేశం ప్రారంభం కాగా మొదట వ్యవసాయ అధికారి బోగ శ్రీనివాస్ నివేదికలు చదివి వినిపించారు. రైతులకు పంట నష్టపరిహారం ఎప్పుడు వస్తుందని, పరిహారం కోసం రైతులు ఎదురుచూస్తున్నారని ఎంపీటీసీ పూల్‌సింగ్ ప్రశ్నించారు. రాగంపేట పరిధిలోని రైతులకు ఖానాపురం పీఏసీఎస్ నుంచి యూరియాను అందించాలని సర్పంచ్ ఐలయ్య కోరారు. పట్టాలు ఉన్న రైతులకే జీలుగ విత్తనాలు ఇస్తున్నారని సర్పంచ్ గొర్రె కవిత ప్రశ్నించగా ప్రభుత్వ ఆదేశాలు అమలు చేస్తున్నట్లు ఏఓ తెలిపారు. పశుసంవర్ధక శాఖపై డాక్టర్ శ్రీలక్ష్మి నివేదికలు చదివారు. ఐసీడీఎస్‌పై సూపర్‌వైజర్ రమ నివేదికలు చదవగా అంగన్‌వాడీలకు పాడైన గుడ్లు వస్తున్నాయని సర్పంచ్ కవిత తెలిపారు. విద్యుత్‌పై ఏఈ సంపత్, భగీరథపై ఏఈ సతీష్, ఆర్‌డబ్ల్యూఎస్‌పై ఏఈ మౌనిక, ఐబీ శాఖపై ఏఈ రమేష్‌లు నివేదికలు చదివి వెళ్లారు. విద్యాశాఖపై నోడల్ ఆఫీసర్ మంగ్యానాయక్, మత్స్యశాఖపై జూనియర్ అసిస్టెంట్ సదానందం, గ్రంథాలయంపై ప్రత్యూష నివేదికలు చదివారు. వైద్యశాఖపై జరిగిన సమీక్షలో నాజీ తండా ఆశ కార్యకర్తను విధుల్లో నుంచి తొలగించాలని సర్పంచ్‌లు బాలకిషన్, కాస ప్రవీణ్‌కుమార్‌లు డిమాండ్ చేశారు. సర్పంచ్‌కు సంబంధం లేకుండా జీతం ఎలా ఇస్తారని, విధులకు హాజరుకాకున్నా జీతం ఇస్తారా అంటూ ప్రశ్నించారు. మిగతా శాఖల అధికారులు రాకపోవడంతో సమీక్షను ముగించారు. పౌరసరఫరాలపై డీటీ సృజన్ మాట్లా డే క్రమంలో పలువురు సభ్యులు అడ్డుకోవడంతో మాట్లాడకుండానే వెనుదిరిగారు. ఎంపీడీఓ సుమనవాణి, వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి, డీటీ సృజన్‌కుమార్,ఎంపీఓ రవి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అధ్యాపకురాలిగా సమత


సమతను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్


అవార్డు అందుకుంటున్న రమేష్

వర్ధన్నపేట: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యాదినోత్సవంలో కలెక్టర్ ప్రావీణ్య చేతులమీదుగా వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ సమత జిల్లా స్థాయి ఉత్తమ అధ్యాపకురాలిగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది డాక్టర్ సమతను సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సమత భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సంధ్య, జోత్స్న, కృష్ణ, బోధనేతర సిబ్బంది జలాలుద్దీన్, బాలకొమురయ్య, రాజయ్య, వాసు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా రమేష్..

విద్యాదినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు, కవి, రచయిత తాటిపాముల రమేష్ కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను బుధవారం వర్ధన్నపేట పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సురేందర్, తోటి ఉపాధ్యాయులు సన్మానించారు.

కుమ్మరులకు వృత్తి నైపుణ్యంపై శిక్షణ

వర్ధన్నపేట: మండలంలోని ఇల్లంద గ్రామంలో కుమ్మరి సంఘం కమ్యూనిటీ హాల్‌లో కుంభార్ స్వశక్తి కరణ్ కార్యక్రమంలో భాగంగా గ్రామోద్యోగ్ వికాస్ యోజన ఆధ్వర్యంలో 20 మంది కుమ్మరులకు పాత్రలు, విగ్రహాల తయారీపై ఈ నెల 13 నుంచి 22 వరకు శిక్షణ ఇస్తున్నారు. ఈశిక్షణ గురువారంతో (నేడు) శిక్షణ ముగియనున్న నేపథ్యంలో బుధవారం పలువురు కుమ్మరుల సభ్యులు మాట్లాడారు. కొత్త రకంగా కుండల తయారీ విధానం, వినాయక విగ్రహాలు తయారీపై శిక్షణ తీసుకోవడంతో తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు యాకయ్య, వెంకన్న, మొగిళి, రాజు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నాగరాజు, నాంపెల్లి రాజు, అమరాజుస్వామి, చిన్న శ్రీనివాస్, రవి, సాయిరాం, శ్రీను, సోమయ్య, చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.


కుమ్మరులకు శిక్షణ ఇస్తున్న శిక్షకులు

వైద్యులు సకాలంలో ఆస్పత్రికి రావాలి


మనోజ్‌లాల్‌తో మాట్లాడుతున్న నాయకులు

నర్సంపేట రూరల్ : నర్సంపేట పట్టణంలోని జిల్లా ఆస్పత్రికి వైద్యులు సకాలంలో హాజరు కావాలని భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్, నియోజకవర్గ కన్వీనర్ నర్సింహరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. బుధవారం నర్సంపేట పట్టణంలోని జిల్లా ఆస్పత్రిని తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఆస్పత్రికి రోజు రోజుకు రోగుల సంఖ్య పెరుగుతోందని, వైద్యులు అందుబాటులో లేకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమయానికి రాని వైద్యులపై చర్యలు తీసుకోవాలని, రిజిస్టర్‌లో సంతకం పెట్టి వెళ్లిపోతున్నారా.. వైద్యులు ఎన్ని గంటలు పనిచేయాలని.. తదితర అంశాలపై ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో ఆస్పత్రికి రాని వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్య సౌకర్యాలు అందించినప్పుడే ప్రజలకు నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వాలు అందించే పథకాలను ప్రజలు ఉపయోగించుకునేలా వారికి అవగాహన కల్పించాలని ఈసందర్భంగా వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంపెల్లి రాజు, కందికొండ శ్రీను, దూలం లింగమూర్తి, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన ఆధ్యాత్మిక దినోత్సవంలో భాగంగా పలు ప్రజాప్రతినిధులు, ప్రజలు సమీప ఆలయాల్లో పూజలు చేశారు.


గీసుకొండ: కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో..

ఖానాపురం: మండల వ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. బుధరావుపేటలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య ఆధ్వర్యంలో, ధర్మరావుపేటలో బీఆర్‌ఎస్ నాయకుడు వెన్ను పూర్ణచందర్ ఆధ్వర్యంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు.

నెక్కొండ: మండల వ్యాప్తంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక దేవాలయాలలో ప్రత్యేక పూజలు, మసీదులు, చర్చిల్లో పలువురు ప్రార్థనలు నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ రాము, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, వీరభద్రయ్య, పొడిశెట్టి సత్యం, బీవీఎస్.శాస్త్రీ, ఇమాంసాబ్, నౌషాద్ అలం, ఇంజమామ్ అల్‌హక్, కందిక మాణిక్యం, భిక్షపతి, యాకాంతం, భాస్కర్‌రెడ్డి, మాణిక్యం పాల్గొన్నారు.

సంగెం: మండలంలోని కుంటపెల్లిలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంపీపీ కళావతి, సర్పంచ్ కావటి వెంకటయ్య పాల్గొన్నారు.

కొమ్మాల ఆలయంలో..

గీసుకొండ: కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారికి అభిషేకం, విష్ణు సహస్రనామ పారాయణం, లక్ష పుష్పార్చన తదితర పూజలను నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదం అందించారు. ఆలయ అభివృద్ధికి సహాయం చేసిన దాతలను సన్మానించారు. డీఎస్ స్కీం ద్వారా నియమితులైన నూతన అర్చకులకు నియామక పత్రాలను అందించారు. ఎంపీపీ బీమగాని సౌజన్య, జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు, ఆలయ ఈఓ శేషగిరి, నోడల్ అధికారి వెంకట్రావు, చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు, రామాచారి, విష్ణు, గడ్డమీది కుమారస్వామి, వీరాటి కవిత, రజిత, నాగేశ్వర్‌రావు, స్వామి చౌహాన్ పాల్గొన్నారు.


ఖానాపురం: ధర్మరావుపేటలో..


నెక్కొండ: రామాలయంలో..


సంగెం: రామలింగేశ్వర ఆలయంలో..

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

యోగాతో సంపూర్ణ ఆరోగ్యమని పలువురు అన్నారు. జిల్లా వ్యాప్తంగా బుధవారం యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు యోగాసనాలు వేశారు.

– సాక్షి నెట్‌వర్క్


నర్సంపేట: విజ్‌డమ్ స్కూల్‌లో..


రాయపర్తి: కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..


గీసుకొండ: బీజేపీ జిల్లా కార్యాలయంలో..


వర్ధన్నపేట: ఉప్పరపల్లి పాఠశాల ఆవరణలో..


పర్వతగిరి: యోగా చేస్తున్న విద్యార్థులు


గీసుకొండ: ఎలుకుర్తిలో..


చెన్నారావుపేట: యోగా చేస్తున్న కస్తూర్బా విద్యార్థులు


నల్లబెల్లి: కొండాపూర్‌లో..

సొసైటీ స్థలం ఆక్రమిస్తే చర్యలు


చైర్మన్ మోహన్‌రెడ్డితో వాగ్వాదం చేస్తున్న రాజేశ్వర్‌గౌడ్

నర్సంపేట : సొసైటీ స్థలాన్ని ఆక్రమిస్తే ఊరుకునేది లేదని సొసైటీ చైర్మన్ మోహన్‌రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం సొసైటీ స్థలం వద్ద మరోసారి ఆక్రమణకు యత్నించడంతో చైర్మన్ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ 2010లో అప్పటి అధ్యక్షుడు జైపాల్ రెడ్డి అధ్యక్షతన భూమికి బదులు భూమి ఇవ్వడానికి ఒప్పందం కుదుర్చుకున్నట్లు గుర్తు చేశారు. సొసైటీ స్థలాన్ని 45 గజాలు అతడికి ఇవ్వగా.. 35 గజాలను రాజేశ్వర్‌గౌడ్ సొసైటీకి బదలాయించినట్లు తెలిపారు. 13 సంవత్సరాల తర్వాత స్థలం నాదంటూ ఆక్రమించుకునే యత్నం చేయడం సరికాదన్నారు. కబ్జాకు పాల్పడుతుంటే కేసు నమోదు చేశామని, మరోసారి రాజేశ్వర్, అతడి కుమారులు దౌర్జన్యానికి దిగుతున్నారని వాపోయారు. అధికారులు వెంటనే స్పందించి సొసైటీ స్థలం ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని కోరారు.